# శ్రీ షిరిడీ సాయి ఏకాదశస్తోత్రం

పరమావధి! పావన దైవిక  లోకబంధో!
శరణాగత ఆర్త సుపాలయ ప్రేమసింధో!
కరుణాలయ! భక్త భారభృత భుజస్కంధో!
శ్రీ సాయినాధ చరణం మమ శరణుశరణం ॥ 1

యోగీశ్వరేశ్వర గుణాత్మక నిర్గుణాయ!
జ్ఞానామృతత్వ పరిశోధక పోషణాయ!
నిత్యాగ్ని హోత్ర నిరవధిక సుభాషణాయ!
హర సాయినాధ చరణం మమ శరణుశరణం ॥ 2

సమర్ధ సద్గురు బిరుదాంక శోభితాయ!
క్షమతాగుణ సర్వకాల ప్రదర్శకాయ!
క్రమమార్గ విచక్షణాజ్ఞాన బోధకాయ!
గురు సాయినాధ చరణం మమ శరణుశరణం ॥ 3

ఏకేశ్వర సూక్తి నిరంతర పారాయణాయ!
సకల జీవేశ్వర సమానత నిరూపణాయ!
లోకాది వందిత యోగేశ్వర పూజితాయ!
శివ సాయినాధ చరణం మమ శరణుశరణం ॥ 4

నవదైవ స్వరూప మానుష జన్మణాయ!
నవనీత హృదయ నిష్కల్మష మానసాయ!
భవదీయ భక్తహృత్కమల వాసితాయ!
భవ సాయినాధ చరణం మమ శరణుశరణం ॥ 5

నిరతాన్నదాన వైషిష్ఠ్యత సూచనాయ!
వేదాంతజ్ఞాన సూక్ష్మార్ధ బోధితాయ!
మతసామరస్య నిరూపక జీవితాయ!
హరి సాయినాధ చరణం మమ శరణుశరణం ॥ 6

దక్షిణ   రూపేణ బంధ విమోచనాయ!
అక్షర   కృపాకటాక్ష   విలోచనాయ!
సంక్షోభ రోగనివార  సుభేషజాయ!
రామ సాయినాధ చరణం మమ శరణుశరణం ‖        7

అతి సులభమార్గ బోధన ప్రేరితాయ!
అతి నియమనిష్ఠా సాధన ప్రవృత్తాయ!
అతి భక్తవాత్సల్య పూరిత దర్శనాయ!
అల్లా సాయినాధ చరణం మమ శరణుశరణం ‖        8

జితేంద్రియాయ! పంచభూతేశ్వరాయ!
నిత్య సర్వస్య కాలజ్ఞానరూపాయ!
చతురోపాయ మార్గప్రదర్శకాయ!
త్వం సాయినాధ చరణం మమ శరణుశరణం ‖        9

ఖండ యోగాసన సామర్ధ్యమూర్తే!
ఖండోబా యశోదయ నామధార్తే!
అఖండ మహిమాన్విత దివ్యశక్తే!
ఖం సాయినాధ చరణం మమ శరణుశరణం ‖        10

దేవహంసే దేవహంసే శ్రీదత్తరూప పరమహంసే!
రామకృష్ణ సాయినాధ పరమహంసే దేవహంసే!
సాయినాధ రామకృష్ణ దేవహంసే పరమహంసే!
ఓం సాయినాధ చరణం మమ శరణుశరణం ‖        11

ఓం సాయిరాం ‖

రచన: సమర్ధ సద్గురు శ్రీ సాయిబాబా ---- కలం: ప్రసాదు నిమ్మగడ్డ ---- సెప్టెంబరు 1, 2001